# 9

## సంఘము :

# దాని గుర్తింపు

**దాని శాశ్వతత్వము**

1. **కొనసాగింపబడే సంఘ విజయాన్ని గూర్చి ప్రభువైన యేసు ఏమి చెప్పాడు (మత్తయి 16:18)?**
2. **సంఘము ద్వారా దేవుని మహిమ కొనసాగేదాన్ని గూర్చి ఏమని చెప్పబడింది (ఎఫెసీ. 3:21)?**
3. **దేవుని రాజ్యము శాశ్వతమయ్యిందనడానికి ఏమి చెప్పబడింది (హెబ్రీ. 12:28)?**
4. **లయముకాని రాజ్యాన్ని గూర్చి దానియేలు ఏమి చెప్పాడు (దానియేలు 2:44)?**
5. **సంఘ శాశ్వతత్వానికిని, సంఘం తరువాత రావడం అనేదానికిని గల వ్యత్యాసం చూపు.**

   జనులు లేకుండ సంఘం ఎన్నడు ఉండదని ప్రభువు వాగ్దానం చేశాడు (మత్తయి 16:18), కాలం కొనసాగినంతవరకు నమ్మకమైన సభ్యులు ఎల్లప్పుడు ఉంటారని, సంఘం శాశ్వతమయ్యిందని ఆయన వాగ్దానం చేశాడు. తరువాత వచ్చు అంటే – "ఏదో స్థాపింపబడిన ఒక చట్టాన్ని బట్టి, వ్యక్తులు లేక విషయాలు, రాజులు ఒకరి తరువాత ఒకరు వచ్చునట్టు వస్తుందట." ఈ సిద్ధాంతమేమంటే: విశ్వాసము క్రమమువలె తెంపులేని గొలుసుగా సంఘాలు వస్తాయని అది క్రీస్తు కాలంనుండి నేటివరకు అలాగుంటుందని చెప్తుతుంది. ఇది ప్రధానంగా తప్పు.

**సంఘాన్ని ఏ విధంగా గుర్తించవచ్చు**

1. **సంఘాన్ని నిర్మించిన నిర్మాత ద్వారా. సంఘాన్ని నిర్మించినదెవరు (మత్తయి 16:18)?**

   గమనిక: 11వ పాఠంనుండి మతశాఖలన్నిటికి మూలములు సూచించబడ్డాయి. ఆ విధంగా క్రొత్త నిబంధన సంఘానికి దాని ఆరంభం లేదు.
2. **స్థాపింపబడిన సంఖ్య ద్వారా. ఎన్నింటికి దైవికమైన ఆరంభముంది (మత్తయి 16:18)?**

   ఎ. ఎన్ని శరీరాలున్నాయి (ఎఫెసీ. 4:4ఎ).

   బి. అయితే ఈ "ఒక్క శరీరమేమి" (ఎఫెసీ. 1:22బి, 23ఎ; కొలస్సీ. 1:18ఎ)?

   (1) క్రొత్త నిబంధనలోని అనేక స్థానిక సంఘాలు దీనిని కాదంటున్నాయా?

   (2) సంఘం యొక్క దైవికమైన ఆరంభానికి ఏది "తప్పనిసరియో" చూపు

(కీర్తన. 127:1ఎ; మత్తయి 15:13)?

**3. పునాదివలన. దాని పునాది ఏది (మత్తయి 16:16-18; 1 కొరింథీ. 3:10, 11)?** రక్షింపబడడానికి ఒకడు పునాదిమీద ఉండాలని చూపు (1 కొరింథీ. 3:10బి, 11).

**4. కట్టబడిన స్థలంవలన. సంఘం ఎక్కడ నిర్మించబడింది (యెషయా 2:2, 3; జెకర్యా 1:16)?**

ఎ. ఆరంభ స్థలాన్ని గూర్చి ప్రభువు ఏమని తెలిపాడు (లూకా 24:47, 49)?

బి. ఆరంభాన్ని గూర్చి పేతురు ఏమని చెప్పాడు (అపొ. 11:15)?

**5. ఒకడు తాళపు చెవులు ఉపయోగించడంవలన. తాళపు చెవులు ఉపయోగించ వలసిందెవరు (మత్తయి 16:18, 19)?**

ఎ. అతడు తాళపు చెవులను ఎప్పుడు ఉపయోగించాడు (అపొ. 2:1, 37)?

బి. అందరిపై బంధింపబడిన షరత్తులేవి (అపొ. 2:36, 38)?

**6. ఆచరించే దినంవలన. ఏ రోజున సంఘం రొట్టె విరిచింది (అపొ. 20:7ఎ)?**

ఎ. క్రీస్తు ఏ దినమున మృతులలోనుండి లేపబడ్డాడు (లూకా 24:1-3, 6)?

బి. ఏ దినమున శిష్యులు కానుకలు సమర్పించారు (1 కొరింథీ. 16:2)?

సి. యోహాను "ఆత్మవశుడైయున్నది" ఏ దినాన (ప్రకటన 1:10ఎ)?

డి. ఏ దినాన ప్రభువు తన వారికి ప్రత్యక్షమయ్యాడు (మార్కు 16:9; యోహాను 20:1ఎ, 16, 19)?

**7. రాత్రి భోజనం చేయబడే త్వరిత గతిని బట్టి. అది ఎంత తరచుగా ఆచరింప బడింది (అపొ. 20:7ఎ)?**

ఎ. ఆది సంఘం దేని విషయంలో ఎడతెగక ఉంది (అపొ. 2:42)?

బి. కొరింథీయులకు ఏ ఆదేశాలు యివ్వబడ్డాయి (1 కొరింథీ. 11:23-26)? నెలకొకసారి, మూడు నెలలకొకసారి, సంవత్సరానికి ఒకసారి ఆచరించేవారి సంగతి ఏమిటి?

**8. సంఘానికి వర్తించే పేర్లవలన. ఈ పేర్లలో ఒకదానినిమ్ము (1 కొరింథీ. 1:2ఎ).**

ఎ. సంఘంకొరకు ఏర్పరచబడిన రెండు పదాలనిమ్ము (అపొ. 20:28బి; 1 తిమోతి 3:15బి).

బి. ఇంకను మూడు పదాలనిమ్ము (కొలస్సీ. 1:18ఎ; హెబ్రీ. 12:23ఎ; రోమా 16:16బి). ఇతర పేర్లు పెట్టుకోకూడదని చూపుము (కొలస్సీ. 3:17; ప్రకటన 22:18, 19)?

**9. సభ్యులకు వర్తించే పేర్లవలన. సాధారణమైన ఒకదానినిమ్ము (అపొ. 5:14).**

ఎ. ఉపయోగింపబడిన మూడింటిని పేర్కొనుము (అపొ. 6:7ఎ; రోమా 8:17ఎ; 1 కొరింథీ. 1:2).

బి. ఉపయోగింపబడిన మూడు పదాలను ప్రత్యేకించి తెలుపుము (ఎఫెసీ. 6:6బి; హెబ్రీ. 13:1; అపొ. 11:26).

సి. ఇప్పుడు అతి ప్రాముఖ్యమైన పేరును యిమ్ము (అపొ. 11:26;

కొలస్సీ. 1:18సి).

**10. రక్తంతో దానికున్న సంబంధంవలన. సంఘం ఎలా సంపాదించబడింది (అపొ. 20:28)**? అది లేకుండ ప్రాయశ్చిత్తం లేదు (హెబ్రీ. 9:22)?

**11. మార్గదర్శి గ్రంథంవలననే. ఈ మార్గదర్శి ఏది (2 తిమోతి 8:16, 17)**? మరి యితర గ్రంథంవలన నడిపింపబడే ఏ సంఘం సంగతైనా ఏమై యుంటుంది?

**12. సువార్త వ్యాపకపు స్వభావంవలన. దాని సువార్త కార్యక్రమమేమి (అపొ. 1:8; 8:1, 4)**?

ఎ. ఈ పనిని సంఘం ఎలా నిర్వహించింది (కొలస్సీ. 1:23)?

బి. సువార్త వ్యాపక విరుద్ధమేదైనా లేఖనానుసారమైనదై ఉంటుందా (మార్కు 16:15, 16)?